జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
మంగళవారం 31-3-2026 పేజీలు : 6



మహబూబాబాద్, మార్చి 30 :
జిల్లాలో రెండేళ్లుగా స్థానిక నదులు, వాగుల ద్వారా ఉచితంగా తీసుక వెళుతున్న ఇసుక రవాణాకు చెక్ పడింది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుక వచ్చిన ఇసుక పాలసీని రాష్ట్ర మంతటా ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలు చేయాలని నిర్ణయించింది. ఇక నుంచి జిల్లాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వారికే సరఫరా చేస్తారు. ఇసుక కోసం బుకింగ్ చేసుకున్న వాళ్లకే ఆయా వాగులు, నదుల నుంచి అనుమతించాలని ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించిన వారికే ఇసుక సరఫరా చేయనున్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారి వాహనాలకు జరిమానాలు విధించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి లోడింగ్, విలేజ్ ఫండ్ కింద మాత్రమే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ఇతరులు వ్యక్తిగతంగా నిర్మించుకునే ఇళ్లు, భవనాల కోసం, ప్రభుత్వ పరంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు వివిధ రకాల పన్నులతో పాటు లోడింగ్ చార్జీలు, విలేజ్ ఫండ్ చెల్లించాల్సి ఉంటుంది. ఒక ట్రాక్టర్ ఇసుక లోడ్‌కు ప్రభుత్వమే ధరలను నిర్ణయించింది.

# ఉచిత ఇసుకకు చెల్లు





## ఎస్సీ 2025.. 26 యాక్షన్ ప్లాన్ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ తొప్పో**

**మహబూబాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి:**
జిల్లా ప్రతినిధి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుకు సంబంధించిడిస్ట్రిక్ట్ లెవల్ (డీఎల్ సీ) సమావేశం నిర్వహించారు. జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షత వహించారు.

మిగతా 3లో...

## ప్రజల సమస్యల పరిష్కార కోసమే ప్రజావాణి కార్యక్రమం

**ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**మహబూబాబాద్ మార్చ్ 30 ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధిః**
సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో అదేవిధంగా మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు

మిగతా 6లో...



### జనగణన కార్యక్రమం

## సమర్థవంతంగా నిర్వహించాలి

**డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరిద**

**మహబూబాబాద్ మార్చి 30 ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధిః**
సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇళ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటరు

మిగతా 3లో...

# గూడూరు మండలం తీగలవేణి గ్రామంలో  ఘనంగా “ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక



**గూడూరు 30 మార్చి (ప్రజా జ్యోతి):**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీగలవేణి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ లో మెగా స్పెషాలిటీ హెల్త్ క్యాంపు ను జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్యా రవి రాథోడ్ ఆదేశానుసారం, డాక్టర్ సారంగం ప్రోగ్రామ్ ఆఫీసర్ నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని తీగలవేణి గ్రామ సర్పంచ్ ధరావత్ రాజు, ఉపసర్పంచ్ జాటోతు శోభ, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యతని, నిపుణులైన వైద్యులతో స్థానికంగానే ఉచిత వైద్య సేవలు అందించడం శుభపరిణా మమని కొనియాడారు. ఈ శిబిరంలో, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, స్త్రీ వైద్య నిపుణులు, కంటి, దంత, శిశు వైద్య నిపుణులు, మొత్తం : 132 మంది బాధితులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, స్థానిక వైద్యాధికారి డాక్టర్ రాంబాబు స్పెషాలిటీ వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ అపూర్వ, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ పూజిత, డాక్టర్ కార్తీక్ పీడియాట్రిషన్, డాక్టర్ శ్రీవల్లి ఆప్తమాలోజి, డాక్టర్ రాజ్ కుమార్ డెంటిస్ట్, ఆర్థోపెడిక్ డాక్టర్ ఓం ప్రకాష్,కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్,హెచ్ ఈ ఓ లోక్య నాయక్. సూపర్వైజర్స్ రమేష్, శానుబేగం, సీనియర్ అసిస్టెంట్ ఉమామని, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**బయ్యారం,,మార్చి 30. ప్రజా జ్యోతి:**
బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో బిస్మిల్లా ట్రేడర్స్ ప్రొప్రైటర్ ఎస్ కే.ఇస్మాయిల్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులకు తినిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకీ చెందిన వార్డు సభ్యులు చల్లా సురేష్,మూడు నాగమ్మ,మదన్, పసుపులేటి స్రవంతి,సతీష్,మాచర్ల లక్ష్మి,సుక్కయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుగొండ పుల్లయ్య, దనసరి భద్రయ్య,కొలిపాక రవి, జంపాల కుమార్(మాస్టర్)బానోతు రాజు,పుల్లూరి ప్రశాంత్, వెంకట్రావు, చల్లా రవి,పెనుగొండ నరేష్,అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆశ కార్యకర్తల అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

**- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మద్దతు**



**మరిపెడ,మార్చి30(ప్రజాజ్యోతి):**
ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టులకు నిరసనగా సోమవారం మరిపెడ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు.గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని రాష్ట్ర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని కార్యకర్తలు ఖండించారు.నల్ల బ్యాడ్జీలు ధరించి ఎండను లెక్కచేయకుండా జాతీయ రహదారిపై గంటపాటు రాస్తారోకో చేపట్టి ప్రభుత్వానికి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై సంఘీభావం తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశ కార్యకర్తలకు హామీలు ఇచ్చి, ప్రస్తుతం వాటిని అమలు చేయకుండా వారి హక్కులను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు.వెంటనే కనీస వేతనం రూ.18,000 అమలు చేసి ఆశ కార్యకర్తలనుఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ కార్యకర్తల యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు వంగూరు ఉపేంద్ర, మండల అధ్యక్షురాలు ఆసియా,యూనియన్ నాయకురాలు సుల్తాన్ తదితరులతో పాటు ధనమ్మ, లలిత, పార్వతమ్మ,సునీత,శైలజ,పద్మ,వరలక్ష్మి,జమున,విజయలక్ష్మి,రమ, శ్రీలత,అనురాధ,నాగమణి,అరుణ,అనిత,మాధవి తదితర ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు  శాశ్వత పరిష్కారం

**–పైపులైన్ పనులకు శంకుస్థాపన**

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**

**మరిపెడ,మార్చి30(ప్రజాజ్యోతి):**
అబ్బాయిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని,ఎవరు కూడా నేటి సమస్యతో బాధపడవద్దని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో 5వ వార్డులో పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఐదో వార్డులో గత కొంతకాలంగా నీటి సమస్యలతో బాధపడుతున్న ప్రజల దహార్తిని తీర్చడానికి 85 పైపులు వేస్తున్నట్లు తెలిపారు.అంతేగాక గ్రామపంచాయతీ పరిధిలో 10 వార్డులలో ఎక్కడా కూడా లీకేజీలు తాగినీటి సమస్య రాకుండా గ్రామపంచాయతీ సిబ్బంది జాగ్రత్త పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఉపసర్పంచ్ ఎస్ కె షరీఫ్, ఐదో వార్డు సభ్యులు జినక ఉపేందర్, 4వ సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ వెంకన్న,కారోబర్ యాదగిరి,ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# ఘనంగా శ్రీ బొడ్రాయి తల్లి, బంగారం మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**మరిపెడ,మార్చి30(ప్రజాజ్యోతి):**మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకులతండాలో శ్రీ బొడ్రాయి తల్లి (నభీశీల),బంగారం మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగామహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలోస్థానికప్రజలుభక్తిశ్రద్ధలతోపాల్గొనిదేవతలఆశీర్వాదాలుపొందారు.పూజలు,హోమాలు,మంగళహారతులతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో రామడుగు అచ్యుత్ రావు,మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, మాణిక్యం,10వ వార్డ్ కౌన్సిలర్ బాదావత్ బేబీ శ్రీ రవి,11వ వార్డు కౌన్సిలర్ లావుడ్య సత్యవతి యుగంధర్,మాజీ కౌన్సిలర్ హతిరం, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మికంగా అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**మరిపెడ,మార్చి30(ప్రజాజ్యోతి):**
మరిపెడమున్సిపాలిటీ పరిధిలోనిసీతారాంపురం-1 అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగాసందర్శించారు.కేంద్రంలో నిర్వహణపై సమగ్రంగా పరిశీలన చేపట్టిన ఆయన, రికార్డులనుపరిశీలించి సేవల అమలు తీరు గురించి అధికారులను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా పిల్లలతో కలిసి ప్రార్థన చేయించి,వారి ప్రతిభనుఅభినందించారు.అంగన్వాడీ సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయానంద్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,సీడీపీఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ కొంపెల్లి రేణుక,ఆయా లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ 2025.. 26 యాక్షన్ ప్లాన్

## నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ తొప్పో



**మహబూబాబాద్ మార్చి 29 ప్రజా జ్యోతి:**

జిల్లా ప్రతినిధి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుకు సంబంధించిడిస్ట్రిక్ట్ లెవల్ (డీఎల్ సీ) సమావేశం నిర్వహించారు. జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంపై అధికారులు, బ్యాంకర్లు విస్తృతంగా చర్చించారు. ఈ పథకం కింద రూ.1 లక్ష విలువ గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు 90% సబ్సిడీతో అందించబడతాయని తెలిపారు. అలాగే రూ.3 లక్షల విలువ గల గూడ్స్/ప్యాసింజర్ త్రిచక్ర వాహనాలు 70% సబ్సిడీతో, రూ.3 నుండి 7 లక్షల విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లు 60% సబ్సిడీతో మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకాల ద్వారా యువతకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాకు ఈ పథకం కింద 96 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 46 త్రిచక్ర వాహనాలు, 10 సోలార్ యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని బ్యాంకర్లకు సూచించారు. అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఏప్రిల్8, 2026 లోగా దరఖాస్తులు సమర్పించాలని, బ్యాంకులు వాటిని వేగంగా పరిశీలించి రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు శ్రీనివాస రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ యాదగిరి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, పశువైద్య శాఖ అధికారి కిరణ్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, తదితరులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టు హేయమైన చర్య

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్

**నర్సింహులపేట,మార్చి30(ప్రజా జ్యోతి ):**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మార్చి 30న అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం నర్సింహులపేట మండలంలో తెలంగాణ ఉద్యమకారులు ఎండీ ఖాజా మియా,దూరు శ్రీ పాల్,ఆకుతోట సాయి కృష్ణ,కోట వెంకటయ్య,రేఖ నర్సయ్య,బానోత్ లాలూ లను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరచిందని డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం ఆగదని,అక్రమ అరెస్టులతో గొంతు నొక్కాలని ప్రభుత్వం చూస్తుందని ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటం ఆగేది లేదని అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.



# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి

### డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళికేరి

**మహబూబాబాద్ మార్చి 30 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి:**

సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇళ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, సిబ్బంది శిక్షణ, డేటా సేకరణ విధానాలు వంటి అంశాలపై కలెక్టర్లకు సూచనలు అందించారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇళ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, గణన చేయాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ స్నేహ



శబరీష్ రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా పరిధిలో సెన్సస్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సి.పిఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# రూ 7కోట్ల65 లక్షల 20వేలతో మున్సిపల్ వార్షిక బడ్జెట్

### - అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**మరిపెడ,మార్చి30(ప్రజాజ్యోతి):**

మహబూబాద్ జిల్లా మరిపెడ పురపాలక సంఘం వార్షిక బడ్జెట్ కౌన్సిల్ సమావేశం సోమవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా,ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో కౌన్సిల్ లో పాల్గొన్నారు. 2025-2026,2026-2027 వార్షిక బడ్జెట్ ను కమిషనర్ ప్రవేశపెట్టారు. వార్డ్ కౌన్సిలర్ ఆమోదంతో సుమారు ఏడు కోట్ల 65 లక్షల 20వేల రూపాయల వార్షిక బడ్జెట్ ను ఆమోదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు ప్రజల సహకారంతో సర్వముఖి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో నూతన భవనాల నిర్మాణాలకు పర్మిషన్ లేకుండా నిర్మించకూడదని,ఇంటి పన్నులు,ఇతర ఆలయాలతో మున్సిపాలిటీ నిధులు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం, ఇంటి పన్నుల ఆదాయం,స్టాంప్ డ్యూటీ,పన్ను యేతర ఆదాయం,పారిశుద్ధ్య విభాగం పట్టణ ప్రణాళిక విభాగం ఇంజనీరింగ్ విభాగం, తదితర రంగాలలో నుంచి వచ్చే ఆదాయం ఖర్చులు వివరాలను కమిషనర్ రామడుగు విజయనంద్ వివరించారు. అనంతరం కౌన్సిలర్ల ఆమోదంతో వార్షిక బడ్జెట్ బిల్లు ఆమోదం పొందింది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, తిరుపతి నాయక్,బాదావత్ భద్రమ్మ శ్రీనివాస్, రాములు,మెరుగు రాము, బోడ భాస్కర్, కాంతమ్మ కరణ్




సింగ్,నీల లచ్చిరాం,బేబీ శ్రీ రవి,సత్యవతి యుగంధర్, గంటల గౌతం, గంట్ల సుజాత మైపాల్ రెడ్డి,జాటోత్ సురేష్, ఇస్లావత్ రమేష్ నాయక్,మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,ఇంజనీరింగ్ ఏఈ శృతిలయ, జూనియర్ అసిస్టెంట్లు సీనియర్ అసిస్టెంట్లు,వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

**- గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ...**మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో అదనపు కలెక్టర్లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, కార్యాలయం అపరిశుభ్రంగా ఉండడంతో ప్రిన్సిపాల్ పై ఆయన అగ్రహం చేశారు. మరోసారి ఇలాంటి పరిస్థితులు పునరావతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయనను హెచ్చరించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక మున్సిపల్ కమిషనర్ రామడుగు విజయనంద్,కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హలో మాదిగ చలో హైదరాబాద్ మహబూబాబాద్ జిల్లా

**గూడూరు మార్చి 30 ప్రజా జ్యోతి :**

గూడూరు మండలం నుండి. హైదరాబాద్ ఇందిరా పార్క్ లినిరాహార లిదీక్ష కు. బయలుదేరిన గూడూరు మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్షకు కారులలో వెళ్తున్న వారిని జెండా ఊపి ప్రారంభించిన. మహబూబాబాద్ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బోడఎల్లయ్యాలి ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మేడి పాపయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. దళిత రత్న కేదాసి మోహన్ ఆదేశాల మేరకు ఇందిరా పార్క్ నిరాహార దీక్షకు డ్రెస్ కోడ్ తో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏం ఆర్ పి ఎస్ . **సీనియర్ నాయకులు. 1.**బోడ సూరయ్య 2.గద్దల బాబు. 3.హేచ్చు శ్రీనివాస్. 4.జేరుపోతుల సాంబయ్య. 5.జనగం



మహేష్ .6.కంజర్ల సాంబయ్య .7.నమిలి సాంబయ్య .8.జన్ను నరసయ్య. 9.చపట్ల రాము. 10.బోడ రానా ప్రతాప్. 11.బోడ రవి వర్మ .12.ల్లంకి మల్లయ్య. 13. బోడ యశ్వంత్ .14.కత్తుల రాజు. 15.బోడ సాయిరాం. బోడ సాయి కృష్ణ. తదితరులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మాకులతండాలో ఘనంగా బొడ్రాయి,బంగారం మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**మరిపెడ,మార్చి30(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల తండాలో శ్రీ బొడ్రాయి తల్లి (నభీశీల), బంగారం మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్ర నాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య హోమాలు నిర్వహించి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని దేవతల ఆశీర్వాదాలు పొందారు. హోమాలు, మంగళహారతులు, ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు భక్తిని మరింత పెంచాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తాజుద్దీన్,జిల్లా నాయకులు శ్రీ పాల్ రెడ్డి,కౌన్సిలర్ బాదావత్ బేబీ శ్రీ రవి నాయక్,మాజీ సర్పంచ్ రామ్ లాల్,కేకే బ్రదర్స్ ఖలీల్, ఖాదర్,చిన్న,బోడ రమేష్,బోడ రవి, బిక్షపతి,బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్జ్వల-ప్రజ్వలల 'ఓణిల' వేడుకకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం

- మానుకోట మున్సిపల్ వైస్ చైర్మన్ సూర్నపు, కామ సంజీవ ఆశీస్సులు
- విఆర్ఎన్ గార్డెన్స్‌లో అంగరంగ వైభవంగా నూతన వస్త్ర--ఫల పుష్పాలంకరణ
- అతిథులను సాదరంగా ఆహ్వానించి సత్కరించిన పిల్లి సుధాకర్--రమశ్రీ దంపతులు



**కేసముద్రం,మార్చి 30(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ పట్టణంలోని వీఆర్ఎన్ గార్డెన్స్ శనివారం ఒక అపురూప వేడుకకు వేదికైంది. పిల్లి సుధాకర్--రమశ్రీ దంపతుల గారాల పట్టీలు ఉజ్జ్వల, ప్రజ్వల ల నూతన ఫల పుష్ప వస్త్రాలంకరణ (ఓణి వేడుక), కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా, కన్నులపండువగా జరిగింది.పచ్చని తోరణాలు,రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణల తో గార్డెన్స్ ప్రాంగణం కళకళలాడింది .ఈ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి..నూతన వస్త్రాలంకరణలో మెరిసిపోతున్న బాలికలు ఉజ్జ్వల, ప్రజ్వలలను ఆయన ప్రత్యేకంగా ఆశీర్వదించి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకకు అతిరథ మహారదులు, రాజకీయ ప్రముఖులు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపీ లు, వివిధ కులసంఘాల పెద్దలు హాజరుకాగా నిర్వాహకులు పిల్లి సుధాకర్--రమశ్రీ దంపతులు ఆయనకు సాదర స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు.బంధుమిత్రుల కోలాహలంఈ వేడుకకు జిల్లా నలుమూలల నుండి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులకు శుభాకాంక్షలు తెలుపుతూ,పెద్దలు అక్షింతలు వేసి దీవించారు.వచ్చిన అతిథులందరికీ నిర్వాహకులు ఎటువంటి లోటు రాకుండా పసందైన విందు ఏర్పాటు చేశారు.సంగీతం, నృత్యాలు,బంధువుల పలకరింపులతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది.తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ సుధాకర్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సి.ఐ.గా వినయ్ కుమార్ బాధ్యత.సి ఐ సూర్య ప్రకాష్ బదిలీ



**.గూడూరు 30 మార్చి ప్రజా జ్యోతిః** గూడూరు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కొత్తగా నియమితులైన సి.ఐ. వర్స వినయ్ కుమార్ ఈ రోజు గూడూరు సి.ఐ.గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సి.ఐ. వినయ్ కుమార్ మాట్లాడుతూ, గూడూరు పరిధిలో శాంతి భద్రతలను కాపాడటంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వ కంగా పోలీసింగ్‌ను కొనసాగిస్తూ, చట్టం అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మునుపటి సి.ఐ. జి. సూర్య ప్రకాశ్ బదిలీ పై ఇతర స్థానానికి వెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.



# మక్కలను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్



**కొత్తగూడ మార్చి 30 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో రైతులు పండించిన మక్కలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండలంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై ఆరబోసిన మక్కల కుప్పలను స్వయంగా పరిశీలించారు.?ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేదని, ఏ క్షణమైనా వర్షం పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అకాల వర్షం కురిస్తే రోడ్లపై ఉన్న మక్కలు తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.. ప్రభుత్వం జాప్యం చేయకుండా వెంటనే మండలంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.రైతుల ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు రోడ్ల పక్కన వేచి చూడాల్సి రావడం బాధాకరమని, ప్రభుత్వం స్పందించి మద్దతు ధరతో త్వరగా కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# అడిషనల్ కలెక్టర్‌కి ఉప్పరపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వినతి

**కేసముద్రం,మార్చి 30(ప్రజాజ్యోతి):** సోమవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, ఉప్పరపల్లి పర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ని కలిసి,ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని వడ్డెర కుంట ఆక్రమణకు గురి అయిందని వారికి వివరించి దీనివలన మా మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోయామని తెలియజేసి, ఆక్రమణకు గురైన వడ్డెర కుంటను కబ్జాదారుల కోరల నుంచి విడిపించి,మా మత్స్యకారులకు జీవనోపాధిని కలిగించాలని కోరడం జరిగింది, దీనికి అడిషనల్ కలెక్టర్ వెంటనే స్పందించి వారం రోజులలో సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బోనగిరి ఉప్పలయ్య,అంకిరెడ్డి యాకయ్య,శాగంటి రాములు,జెనిగల చంద్రయ్య, వెంకటేశ్వర్లు,వీరయ్య, సురేష్,వెంకన్న, లక్ష్మయ్య, రాజుకుమార్,రాజు, శ్రీనివాస్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు మండల కార్యవర్గం ఆధ్వర్యంలో ఆశల డిమాండ్లను పరిష్కరించాలని

**మహబూబాబాద్ జిల్లా .గూడూరు 30 మార్చి ప్రజా జ్యోతిః** మండల కేంద్రంలో సోమవారం రోజున సిఐటియు మండల కార్యవర్గం ఆధ్వర్యంలో ఆశల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 365 జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి నాన బాల పురుషోత్తం సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి నక్క సైదులు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ చాలీచాలని వేతనాలతో బతుకు బండి లాగిస్తున్నారు వారి యొక్క కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వారి మేనిఫెస్టోలో కనీస వేతనం 18000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం హాస్యాస్పదమని వారు అన్నారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనంతో పాటు ఈఎస్ఐ. పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించి వారిని ఆదుకోవాలని వారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు అర్హత కలిగినటువంటి ఆశాలను ఏఎన్ఎం గుర్తించి రెగ్యులర్ ఉద్యోగులతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటివి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.




అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి రెండు నెలల వేతనాలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని అన్నారు.ప్రతి నెల మొదటి వారంలో జీతాలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పై సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తిరుగుమల్ల రేణుక. జోగ స్వరూప .కామలి నళిని, మాలోత్ భద్రమ్మ, కోటెం కవిత, పొడుపు కంటి అరుణ,మంజుల,సుజాత, డి సునీత తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ సాంస్కృతిక సమఖ్య తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభ ను జయప్రదం చేయండి

### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తగూడ మార్చి 30 ప్రజాజ్యోతి :** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభ లను హైదరాబాద్ లొ ఏప్రిల్ 10 - 11న నిర్వహిస్తున్నమని, ఈ మహాసభ లను జయప్రదం చేయాలనీ కోరుతూ కొత్తగూడ మండలం ముష్మి గ్రామంలోపోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.కామ్రేడ్ భూక్య పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లొ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ జామ్లా పాల్గొని మాట్లాడుతూ దోపిడీ రాజ్యం పై ఎక్కుపెట్టిన గలమై, శ్రామిక వర్గాల వెన్నుతట్టే బలమై ఉదయించిన స్వర ప్రభాతమే అరుణోదయ సంస్కృతిక సమైక్య. తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం లొ గర్జించిన బండి యాదగిరి వారసత్వన్ని ఒడిసి పట్టుకున్నది అని, శ్రీకాకుళం జమిడికా మోత పాణిగ్రహి పాటల స్పూర్తితో, గోదావరిలోయ ప్రతిఘటన ప్రేరణ తో అరుణోదయ 1974 లొ ఆవిర్భావించిందని, 52 సంవత్సరాల ఈ సుధీర్గ ప్రయాణం లొ దోపిడీ, పిడన, అణిచివెతలకు వ్యతిరేకంగా డప్పుల దరువుల మొగుస్తు ఉప్పెన తీరుగా ఉరికోస్తున్న జానపదాలతో జైత్రయాత్ర సాగిస్తుంది. పల్లె ప్రజల జీవితం నుండి జాలువారిన ఒగ్గు కథ, బుర్ర కథ, హరికథ, నృత్యం లాంటి అనేక కళారూపాలతో ప్రజలని చైతన్యశీ చేసింది. తెలంగాణ లొ జరిగిన సారా, కరువు, డ్రగ్స్, గంజాయి, వరకట్నం వేధింపులు, మూఢ నమ్మకాల పై పాటల తో ఉద్యమం చేసి ప్రజలని చైతన్యశీ చేసింది అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లొ పాట తో ఆంధ్ర పాలకుల దోపిడీ ని, మోసాన్ని కళా రూపాల తో తూట లాంటి పాట తో ప్రజలను



ఉద్యమం వైపు నడిపించింది, తెలంగాణ దూం దాంతో ఆంధ్ర పాలకుల ని దుమ్ము లేపింది అని,గిరిజన, దళిత ముస్లిం మైనారిటీ, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం జరిగిన ఉద్యమం లొ పాలకులను పాటల గళం తో ప్రశ్నించింది. ఈ క్రమం లొ అనేక మంది కళాకారులు తమ ప్రాణాలు కోల్పోయారు.కానూరి వెంకటేశ్వర్లు, రామారావు, పల్స బిక్షశీ,ఏనుగుల వెంకన్న,కోడి శ్రీ రాములు, సుబ్బారావు లాంటి అనేకమంది అమర కళాకారులను యాది చేసుకొని గతాన్ని సమీక్షా చేసుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొనూటకు తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభ లను హైదరాబాద్ లొ ఏప్రిల్ 10,11 తేదీ లలో జరుపుకుంటుంది అని, ఈ మహాసభ లను జయప్రదం చేయాలనీ కోరినారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కామ్రేడ్ సూర్యం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి, శ్రీశైలం, కాళ్ల పెల్లి ప్రభాకర్, పిట్టల దేవేందర్, గుర్రం అజయ్, రాసమల్ల శ్రీను, నాగేష్, సతీష్, రామ్ సింగ్, బిచ్చు, శారద, రామ్ ధన్, వెంకన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**నర్సింహులపేట,మార్చి30(ప్రజా జ్యోతి ):** మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం నర్సింహులపేట పోలీసులు మాజీ సర్పంచ్ లు మందుల యాకయ్య,బోడపట్ల నర్సయ్య,దాసరోజు



వెంకటేశ్వర్లు,బొబ్బ సోమిరెడ్డి,పులిచింతల కలమ్మలను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని రేవంత్ రెడ్డి గద్దెనెక్కి అన్ని వర్గాల వారిని మోసం చేశారని మండిపడ్డారు.గత ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ప్రజా పనులను చేపట్టి నిర్మాణాలను పూర్తిచేసి గత మూడు సంవత్సరాలు అవుతున్నా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీపై కక్ష కట్టి మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులను పెడుతుందని వాపోయారు.అప్పులు తెచ్చి పనులు చేశామని ఇలా ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని దీనిపై రాష్ట్ర హైకోర్టుకు కూడా వెళ్తామని రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# పీహెచ్‌సీలో బాలికలకు హెచ్‌పీవీ టీకా పంపిణీ ప్రారంభం



**మరిపెడ,మార్చి30(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14-15 ఏళ్ల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు సంబంధించిన హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చయ్యే ఈ టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.13 ఏళ్లు పూర్తయి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ఈ టీకా సుమారు 90 శాతం వరకు ప్రభావవంతంగా పనిచేస్తుందని చెప్పారు.మండలంలోని తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలని,వారి ఆరోగ్య భద్రతకు ఇది కీలకమని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పూజిత, పీహెచ్‌ఎన్‌వో మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మికుమారి,ఏఎన్ఎంలు సరళ,శ్రీదేవి, స్టాఫ్ నర్స్ పద్మ తదితరులు పాల్గొన్నారు.మండలంలోని అర్హులైన బాలికలు తమ సమీప ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్‌సీలలోకి వెళ్లి ఉచితంగా హెచ్‌పీవీ టీకా వేయించుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు.

# పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

### -సర్పంచ్ కాసాని హరీష్

**ప్రజాజ్యోతి పెద్ద వంగర మర్చి 30:** మండల పరిధిలోని కాన్వాయి గూడెం గ్రామంలో పశువైద్య శాఖ



ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం మరియు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పశువైద్యులు డాక్టర్ బి. రాజశేఖర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాసానీ హరీష్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇటువంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ, వర్షాకాలం మరియు చలికాలం సమయాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉందని, ముందస్తుగా టీకాలు వేయించడం వల్ల పశువులను ప్రాణాపాయం నుండి కాపాడుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమం లో దాదాపు 200 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. 20 పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువుల పోషణ మరియు వ్యాధి నిరోధక చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగయ్య వార్డు మెంబర్స్, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ కారోబార్ అనిల్ ఎల్ఎస్ఏ, సంధ్య ఎల్ఎస్ఏ, హసన్, చంద్రశేఖర్,వెంకన్న గోపాలమిత్ర , రైతులు ముత్యం రామకృష్ణ, తండల రజిత, చింతల కేతమ్మ, బొమ్మెర బోయిన నాగయ్య, కొండ మురళీధర్ రెడ్డి సోమయ్య ఎంకన్న,సోమయ్య, కాసాని ఐలయ్య, జనగాం సత్యనారాయణ, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కార కోసమే ప్రజావాణి కార్యక్రమం

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్ మార్చ్ 30 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః** సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో అదేవిధంగా మండల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం కు చెందిన గుండ్ల ఉపేందర్ తాను ఎన్నో ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూమి వేరొకరి పేరు మీద పట్టా మార్పు జరిగిందని అట్టి భూమి తిరిగి తన పేరు మేరు మీద మార్పు చేసి పట్టా పాసు పుస్తకము ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. గంగారం మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు స్తానికంగా ఉన్న ఫర్టీలైజర్ దుకాణ యజమానులు ఎరువులను ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని, అదేవిధంగా తమ గ్రామానికి కేటాయించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వేరే గ్రామానికి తరలించారని తమపై అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారని, మొక్క జొన్న తక్కువ ధరకు కొనుగోలు చేసి చెల్లిస్తున్నారని అట్టి ఫర్టీలైజర్ యజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. గార్ల మండలం బాలాజీ తండ కు చెందిన సరోజ తనకు గతంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చినట్లు రికార్డులో చూపిస్తుందని కానీ ఇప్పటివరకు తనకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాలేదని రికార్డులను పరిశీలించి తనకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా న్యాయం చేయాలని కోరారు. సీరోలు మండలం సీత్లా తండ గ్రామ పంచాయతీ కు చెందిన అంగోతు లచ్చు తనకున్న 2.20 ఎకరాలకు 2024 సంవత్సరము నుండి ఇప్పటివరకు తన ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ కావట్లేదని పరిశీలించి తనకు రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన (168) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ శాంతి కిషన్ నాయక్



**బయ్యారం మార్చి 30 ప్రజా జ్యోతిః**

బయ్యారం బస్టాండ్ పక్కన కారుబోతుల రామూర్తి ఇంటి నుండి బండికట్ల సీతమ్మ ఇంటి వరకు నూతన డ్రైనేజి శెంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేసిన సర్పంచ్ శాంతి, కిషన్ నాయక్ 13 వ వార్డు సభ్యులు బందెల కలింగరెడ్డి, పాలకవర్గం తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి, కిషన్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి సీ సి రోడ్డు నిర్మాణం జరిగినప్పటికి సైడ్ డ్రైనేజి లేక కాలనీ వాసులు వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడుతూ వున్నారని అట్టి విషయం కాలనీ వాసులు ఇబ్బందులు గుర్తించి మాద్రుష్టికి వచ్చిన వెంటనే సైడ్ డ్రైనేజి సాక్షన్ చేయడం జరిగింది గ్రామాపంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే నా ద్యేయం అని అభివృద్ధి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని పాలకవర్గంని కలుపుకొని అభివృద్ధి పదంలో ముందుకు వెలుతానని తెలిపారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మ, గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పాలాభిషేకం, చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి, కిషన్ నాయక్ ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా, రంజిత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2023 మేనేఫెస్టో లో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిన 6 గ్యారంటీలలో ఇందిరమ్మ ఇల్లులు పేదోడి కల ఆ కలని నిజం చేయడం కోసం గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఇల్లు ఇచ్చిన పరిస్థితి,కాంగ్రెస్ అధికారం లోకి రావడం సొంతొంటి కల నెరవేరింది రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు గౌరవ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 4,50,000 ఇల్లు నియోజకవర్గంకు 3,500 ఇల్లు ఇవ్వడం అదే కాకుండా ఐ టి డి ఏ ధ్వారా నియోజకవర్గంకు 1200 ఇల్లులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ది ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సగానిక పైగా ఇల్లు నిర్మాణం జరిగింది మిగతా ఇల్లులు మే నెల చివరి వరకు పూర్తి కావడం జరుగుతుంది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం జరిగింది అదే విధంగా రెండవ దాఫా ఇల్లులు ఈ సంవత్సరం జూన్ నెలలో ఇస్తామని చెప్పడం జరిగింది కావున హర్షం వ్యక్తం చేస్తూ వారి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ **కార్యక్రమంలో , ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా, రంజిత్,బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వయిజర్ గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కార్యాదర్శి ములుకురి వీరారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ప్రధానకార్యదర్శి పెద్దిని వెంకటేశ్వర రావ్, నందగిరి భద్రయ్య,8 వ వార్డు సభ్యురాలు ఎట్టి సరీత,9 వ వార్డు సభ్యురాలు శీలం సరోజన,కొండ్రేడ్డి ప్రమోద్ రెడ్డి,నద్దునురి లింగయ్య,కాసం ఉప్పాల్ రెడ్డి,మండ రేణుక, నందిపాటి బవాణి, కంచర్ల సురేష్, కత్తి రాధాకృష్ణ,రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్యనారాయణ,ఎనుగుల రంజిత్,రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.**



# మోడీ ప్రభుత్వం తెచ్చిన

## 4,లేబర్ కోడ్స్ రూల్స్ ప్రతులు దగ్ధం చేసిన

## తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు.

### ... టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం.



**మహబూబాబాద్ మార్చి 30 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ప్రతులను మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కోర్టు ఎదురుగా తగలబెట్టారు. అనంతరం ౹ఖజ× రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్స్,ను తెచ్చి ఏప్రిల్ ఒకటవ తారీకు అమలుకు పూనుకున్నదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దనీ డిమాండ్ చేశారు. జరుగుతున్న శాసనసభలో లేబర్ కోడ్స్ అమలు చేయకుండా తీర్మానంచేయాలన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్,వేతన కోడ్ సామాజిక భద్రత కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ ఈ నాలుగు లేబర్ కోడ్స్కార్మికులకు , తీవ్రమైన నష్టదాయకమనీ అన్నారు. 4, లేబర్ కోడ్ లతో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును లేకుండా చేస్తుందన్నారు. మహిళలను రాత్రి వేళలో పనిచేసుకునేందుకుఅవకాశం కలిపిస్తుందన్నారు. భవన నిర్మాణంలో ఎక్కువమంది మహిళాలే ఉన్నందున వారి భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది. ఇన్ఫోసిస్ అధినేతనారాయణ లాంటి కార్పొరేట్ సంస్థ ఆధిపతులు72 నుంచి 90 గంటలు అంటే 12 నుంచి 14 గంటలపాటుపనులు చేయాలని కార్మికులకు ఉపదేశాలు ఇస్తున్నారు. ఆయా ప్రకటనల ప్రభావంతో భవన నిర్మాణ రంగంలో పనిగంటలు పెరిగే ప్రమాదమున్నదని వారన్నారు. కార్మిక సంఘాల వ్యతిరేకతను పెడచెవినపెట్టి ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్స్ ను అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందన్నారు. 2020 లో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ ల ను, రూపొందించింది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను రద్దు చేయడాన్ని, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తేవడాన్నీ దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం, జిల్లా నాయకులు శ్రీరాంపుల్లయ్య,పూజలలచ్చయ్య,నేరెళ్ల బలరాం, వ్యవసాయం కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం,తో పాటు బోయిని ఉప్పలయ్య, సూరన్న తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ

## - గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చి 30:**

శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో మహిళల సాధికారతకు దోహదపడే విధంగా నూతన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం భూమిని దానం చేసిన మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం నిర్మాణం ద్వారా గ్రామంలోని మహిళలకు సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూల వేదిక లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.